క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్

సోంపేట: పట్టణంలోని ఆదర్శ పాఠశాల, మొగిలి కొత్తూరు రహదారి స్థల సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ తహసీల్దార్ సత్యనారాయణను బుధవారం కోరారు. అనంతరం తహసీల్దార్‌తో కలిసి రహదారి స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థల సమస్యను పరిష్కరిస్తే శాశ్వత రహదారి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. వారితో పాటు ఎంపీడీవో బెందాళం వెంకటరమణ, పంచాయతీ రాజ్ ఏఈ రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ అబ్బాస్, జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్స్ సత్యనారాయణ, చిన్నాజీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

సోంపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఖాళీగా ఉన్న 7 వలంటీర్ పోస్టులకు 15 మంది దరఖాస్తులు చేసుకోగా, 10 మంది హాజరైనట్లు అధికారులు తెలియజేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న మోహన్‌రెడ్డి

సోంపేట: మండలంలోని పలాసపురం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న దత్తాత్రేయ స్వామి ఆలయ నిర్మాణానికి జాడుపూడి గ్రామానికి చెందిన పిలక మోహన్‌రెడ్డి రూ.10 వేల విరాళాన్ని సర్పంచ్ తడక జోగారావుకు బుధవారం అందజేశారు. దీంతో గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దట్టి అజయ్, దుద్ది నారాయణ పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ సందర్శన



రైల్వేస్టేషన్‌లో డీఈఎన్ అభిషేక్‌తో మాట్లాడుతున్న ఎంపీ తదితరులు

కంచిలి: మండల కేంద్రం కంచిలిలోని రైల్వేస్టేషన్‌ను ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గొల్లకంచిలి, పురుషోత్తపురం గ్రామాలతోపాటు, కంచమ్మ తల్లి ఆలయానికి వెళ్లేందుకు వీలుగా అండర్ పాసేజ్ ఏర్పాటు చేయాలని, పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టులు కల్పించాలని, స్టేషన్ ప్లాట్ ఫాంలపై కోచ్ ఇండికేషన్ బోర్డులు ఏర్పాటు చేసేలా కృషి చేయాలని స్థానికులు వారిని కోరారు. కార్యక్రమంలో కంచమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్దిల ఆనందరావు, మాజీ అధ్యక్షుడు జగదీష్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమానికి నిత్యావసర సరుకులు



నిత్యావసర సరుకులు అందజేస్తున్న హెల్పింగ్ వారియర్స్

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ కోసంగిపురం కూడలిలో ఉన్నటువంటి అనాథ శరణాలయానికి పలాస మండలం బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన హెల్పింగ్ వారియర్స్ నిత్యావసర సరుకులు వితరణగా బుధవారం చేశారు. గ్రామానికి చెందిన నెయ్యిల అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సుమారు 50 మందికి అవసరమయ్యే సరుకులు అందించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

టెక్కలి: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కె.కొత్తూరు పీహెచ్‌సీ వైద్యురాలు ఎస్.గాయత్రి సూచించారు. స్థానిక ఏపీ ఎంజేపీ బాలికల పాఠశాలలో వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం మరుగుదొడ్లు, వంట గదులు, పాఠశాల ఆవరణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమెతో పాటు మరో వైదుర్యాలు డి.ఇంద్రజ, పాఠశాల ప్రిన్సిపాల్ బి.దామోదర్‌రావు, ఆరోగ్య కార్యకర్త ఎస్.పాపాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- జోరుగా 'జగనన్న సురక్ష'



నందిగాం: లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందిస్తున్న పేరాడ తిలక్

వజ్రపుకొత్తూరు: రాష్ట్రంలో ఉన్నటువంటి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని బెండిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. దీనికి అనుగు ణంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమం సైతం నిత్యం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు పంపిణీ చేశారు. గత ప్రభుత్వానికీ, ఈ ప్రభుత్వానికి తేడా గమనించా లని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ సీనియర్ నాయకు డు, ప్రణాళికా సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంత వెంకటరావు దొర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ డీవీ విద్యాసాగర్, మండల ప్రత్యేకాధికారి మట్ట రవికృష్ణ, ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ, డీటీ వాయిలపల్లి గిరిరాజ్, ఏవో పి.కిరణ్ వాణి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితు డు యు.ఉదయ్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశవరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, వైస్ ఎంపీపీ వంక రాజు, క్లస్టర్ ఇన్‌చార్జి దున్న బాలరాజు, ఉప సర్పంచ్ టి.సుశీల, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మందస: మండలంలోని బాలిగాం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

కవిటి: ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో సాంకేతిక ఇబ్బందులు తొలగించేందుకు, 11 అంశాలకు సంబంధించిన సర్టిఫికెట్లు జారీ చేసేందుకు నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు సూచించారు. మండలంలోని బెజ్జిపుట్టుగలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే బొరివంకలో తహసీల్దార్ పి.శేఖర్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కార్యక్రమాల్లో జేసీఎస్ మండల కన్వీనర్ జల్లు యుగంధర్, పీఎం తిలక్, సర్పంచ్‌లు ఎస్వీ నారాయణస్వామి, బెందాళం శ్రీరాంప్రసాద్, దూగాన భద్రాచలం, గండుపల్లి రమేష్, వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, ఎంపీటీసీలు ఎరుపిల్లి రామయ్య, దుద్ది సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం: ధ్రువపత్రాలు అందజేస్తున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి



కోటబొమ్మాళి: ధ్రువపత్రాలు అందజేస్తున్న దువ్వాడ వాణి తదితరులు



పలాస: బంటుకొత్తూరులో ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు



కవిటి: బెజ్జిపుట్టుగలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

పలాస: మండలంలోని బంటుకొత్తూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ పిట్ట షణ్ముఖరావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.రమేష్‌నాయుడు, పశువైద్య ఏడీసీహెచ్ చంద్రశేఖర్, జేసీఎస్ ఇన్‌చార్జి దువ్వాడ రవి, పంచాయతీ కార్యదర్శి తిర్లంగి మోహనరావు, వీఆర్వో కల్యాణి, వైఎస్సార్‌సీపీ నాయకుడు మచ్చ ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: దంత గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు, ఎంపీడీవో ఫణీంద్రకుమార్ పాల్గొన్నారు.

నందిగాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమంతో గ్రామాల్లో సమస్యలు పరిష్కారమై, సంక్షేమ రాజ్య స్థాపన జరుగుతుందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. మండలంలోని దేవుపురం గ్రామంలో మాజీ ఎంపీపీ వై.చక్రవర్తి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరి శ్రీరాంమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు కురమాన బాలకృష్ణ, మండల ప్రత్యేకాధికారి మురళీకృష్ణ, తహసీల్దార్ పద్మావతి, మండల జేసీఎస్ కన్వీనర్ జడ్యాడ జయరాం, మండల పార్టీ అధ్యక్షుడు టి.పాల్గుణరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ధ్రువపత్రాలు అందజేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీలోని 5, 6, 11 వార్డుల సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ గురుప్రసాద్, కమిషనర్ ఎన్.రమేష్, వార్డు కౌన్సిలర్లు పరపటి మంజులత, బచ్చ జగన్నాథం, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



మందస: బాలిగాంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం

ఉచితంగా రేబీస్ టీకాలు

కాశీబుగ్గ: ప్రపంచ జూనోసిస్ దినోత్సవం ఉచిత రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు గురువారం వేయనున్నట్లు పశుసంవర్ధక సహాయ సంచాలకుడు డాక్టర్ పోతనపల్లి చంద్రశేఖరం బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పలాస పశువైద్యశాల వద్ద పెంపుడు కుక్కలకు ఉచితంగా ఉదయం 9 గంటలకు టీకాలు వేయనున్నట్లు పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 89856 80851 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఉపాధ్యాయురాలి మృతికి సంతాపం



కృష్ణప్రశాంతి(ఫైల్)

మందస: మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న గుంట కృష్ణప్రశాంతి ఆకస్మికంగా బుధవారం మరణించారు. మఖరజోల గ్రామానికి చెందిన ఆమె అంత్యక్రియలు ఇదే గ్రామంలో జరిగాయి. ఈ సందర్భంగా కొత్తపల్లిలోని ప్రాథమిక, జెడ్పీహెచ్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సవర గణేశ్వరరావు, ఎం.దామోదరం, గవ్వ భీమారావు, యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, రాజాన పరమేశ్వరరావు, జి.రమేష్, కె.మాధవరావు, వినియోగదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లకినాన వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐగా షేక్ ఖాదర్ బాషా



షేక్ ఖాదర్ బాషా

కాశీబుగ్గ: కాశీబుగ్గ పోలీసుస్టేషన్ నూతన ఎస్‌ఐగా షేక్ ఖాదర్ బాషా బుధవారం విధులు స్వీకరించారు. ఆయన ఇదివరకు జిల్లాలో కోటబొమ్మాళితో పాటు పలు స్టేషన్లలో పనిచేశారు. కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌కు ముగ్గురు ఎస్‌ఐలలో ఎస్‌ఐ-1గా విధులు నిర్వహించనున్నారు.

కిడ్నీ బాధితులకు పింఛన్ అందజేత



కాశీబుగ్గ: పింఛన్ అందుకుంటున్న లబ్ధిదారుడు జోగారావు



కంచిలి: రమణమ్మకు పింఛన్ అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస మండలం బొడ్డపాడు గ్రామానికి చెందిన మద్దిల జోగారావు ఇటీవల కిడ్నీవ్యాధికి గురయ్యాడు. 34 ఏళ్ల వయసు ఉన్న ఆయనకు ఒకేసారి రెండు కిడ్నీలు పాడవ్వడంతో డయాలసిస్‌కు చేయించుకుంటున్నాడు. రెండు నెలలు క్రితం గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోగా, రూ.10 వేల పింఛన్ మంజూరైంది. ఈ సందర్భంగా సర్పంచ్ తామాడ మదన్ చేతులమీదుగా వలంటీర్ మద్దిల అరుణకుమారి బుధవారం పింఛన్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డు సుధాకర్, భైనపల్లి కేశవ, పోతనపల్లి సరోజవర్మ, బొడ్డు జగన్నాథరావు, పోనపల్లి కుసుమ, ఎరుమాకు హేమారావు తదిరులు పాల్గొన్నారు.

కంచిలి: మండలంలోని గోకర్ణపురం సచివాలయం పరిధి జె.నారాయణపురం గ్రామానికి చెందిన డయాలసిస్ రోగి కళ్ల రమణమ్మకు ప్రభుత్వం మంజూరు చేసిన డయాలసిస్ పింఛన్ రూ.10 వేలను సర్పంచ్ యారడి ఆనందరావు, ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి మాధవరావుల చేతులమీదుగా బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కొల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

మందస: మండలంలోని హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు నగిరి తారకేశ్వరరావు, ఆర్.ఎ.సోమేశ్వరరావు, ఆర్.జయలక్ష్మి, టి.తారకేశ్వరరావు, జి.లోహితాస్యుడు, కె.రుద్రయ్య ఇటీవల బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిపోయారు. దీంతో వీరిని పాఠశాలలో ప్రస్తుత హెచ్‌ఎం జి.ఉమారాజు అధ్యక్షతన బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గ్రామంలో ఉపాధ్యాయులు ఉత్తమ సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ జగన్నాథపురం పురుషోత్తం, ఎంపీటీసీ ఆనల అప్పన్న, మార్పు ట్రస్ట్ చైర్మన్ మట్ట ఖగేశ్వరరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ వారణాసి కళ, వైస్ చైర్మన్ గున్న మురళీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.రాము, ఎం.శ్రీరాములు పాల్గొన్నారు.

విత్తన శుద్ధితో రైతులకు మేలు



విత్తన శుద్ధి విధానాన్ని రైతులకు వివరిస్తున్న ఏవో రూప

కవిటి: విత్తన శుద్ధితో తెగుళ్ల లేని పంట వచ్చి రైతులకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయాధికారి డి.రూప అన్నారు. స్థానిక కవిటి-1 సచివాలయంలో వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా రైతులకు నారుమడులు తయారు చేసే దశలో విత్తనాలకు ట్రయికోడెర్మావిరిడీ అనే జీవ శిలీంద్ర నాశినిని పట్టించి విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. దీనివలన ఖరీఫ్‌లో వరిపైరుకు సాధారణంగా సంక్రమించే అగ్గి తెగులు, పాముపొడ తెగుళ్ల నుంచి సమర్థవంతంగా రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. ప్రధానంగా ఈ పొలంబడి కార్యక్రమం ద్వారా ఖరీఫ్ వరిసాగులో పంట పెట్టుబడులు రైతులు ఏ స్థాయిలో పెడుతున్నారు అనే వాస్తవ వివరాలను తెలుసుకునేందుకు బేస్‌లైన్ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో అన్ని సచివాలయాల వీఏఏలు, వీఏహెచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు



మెట్లు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న తిలక్ తదితరులు

టెక్కలి రూరల్: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. నందిగాం మండలంలోని పెంటూరు గ్రామంలో పంచాయతీ నిధులతో నిర్మించనున్న చెరువు మెట్ల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి కార్యాక్రమాలు పూర్తిస్థాయిలో చేపట్టడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరి శ్రీరాంమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు కె.బాలకృష్ణ, సర్పంచ్ జి.జయరాం, ఎంపీటీసీ విష్ణు, ప్రభాకర్ నాయుడు పాల్గొన్నారు.

వ్యవసాయదారులకు రుణాలు

కంచిలి: వ్యవసాయదారులకు అన్నివేళలా అందుబాటులో సేవలందిస్తూ, బ్యాంకు రుణాలు అందిస్తున్నామని సోంపేట యూనియన్ బ్యాంకు మేనేజర్ హరిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గోకర్ణపురం సచివాలయం ఆవరణలో సర్పంచ్ యారడి ఆనందరావు అధ్యక్షతన గ్రామంలోని రైతులకు 'కిసాన్ పాఠశాల' అనే కార్యక్రమంపై బ్యాంకు అధికారులు బుధవారం అవగాహన కల్పించారు. రైతులకు అవసరమైన రుణాలు, ఇతర రుణాలపై వడ్డీ, ఇతర వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి మాధవరావు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నవరత్నాలతో నవశకం

- టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి
- కొత్తపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన నవరత్నాలు పథకాలతో రాష్ట్రంలో నవశకం వచ్చిందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని కొత్తపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని, వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీ, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, మండల కో-ఆప్షన్ సభ్యుడు రంజాన్ రాజాబాయ్, రైతు సమాఖ్య జిల్లా సభ్యుడు కవిటి రామరాజు, జేసీఎస్ కన్వీనర్ గెద్దవలస నాగభూషణరావు, సర్పంచ్‌లు రాంపాత్రుని సావిత్రి, ఆర్.రంగారెడ్డి, ఆర్.శివారెడ్డి, నూక సత్యరాజ్, గురువెల్లి కేశవరావు, సుంకరి జనార్దన, బొనే ఎల్లయ్య, బొడ్డు వెంకటరమణ, కాల్ల సంజీవరావు, దుబ్బ సింహాచలం, ఎన్.అప్పలస్వామి, బమ్మిడి గణపతి, ఎస్వీ రమణ, మెట్టు వాసు, పేడాడ విలాస్, అక్కురాడ సురేష్, ఎంపీటీసీలు బగాది దివాకర్, పూజారి సత్యం, చుక్క లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

విద్యకు ప్రభుత్వం పెద్దపీట



ఇచ్ఛాపురం రూరల్: మాట్లాడుతున్న జెడ్పీటీసీ నారాయణమ్మ



కంచిలి: జె.శాసనాం పాఠశాలలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కంచిలి: రాష్ట్రంలో విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండలంలోని జె.శాసనాం ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం జె.విజయకృష్ణ అధ్యక్షతన బుధవారం సాయంత్రం నిర్వహించిన అమ్మఒడి ఉత్సవాలు సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. సమావేశంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నేత ఇప్పిలి కృష్ణారావు, స్థానిక సర్పంచ్ గుడ్డిపద్ర వేణు, ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి మాధవరావు, వైఎస్సార్‌సీపీ నేత జేజేరావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: విద్యకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ అన్నారు. మండలంలోని బూర్జపాడు ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన అమ్మఒడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ వసతులు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే అమ్మఒడి నగదును విద్యార్థుల అవసరాలకు వినియోగించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, ఎంఈవో కురమాన అప్పారావు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, హెచ్‌ఎం పి.రేఖారెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ గణపతి, దున్న ఆనంద్, కీలు ఉమాశంకర్ పాల్గొన్నారు.

'సొండి కులాన్ని ఓబీసీలో చేర్చాలి'



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

సోంపేట: రాష్ట్రంలోని సొండి కులస్తులను కేంద్ర ప్రభుత్వం ఓబీసీలో చేర్చాలని ఆ సంఘ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డిని బుధవారం కలిసి వినతి పత్రం అందించారు. సమస్యలు పరిష్కరించి ఓబీసీలో చేర్చి తమకు న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘ అధ్యక్షుడు కాశీవిశ్వనాథ్ చౌదరి, ప్రధాన కార్యదర్శి బి. రాజారావు, కోశాధికారి ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యువ టూరిజం క్లబ్‌లతో పర్యాటకాభివృద్ధి

నరసన్నపేట: యువ టూరిజం క్లబ్‌ల ద్వారా పర్యాటకం అభివృద్ధి సాధ్యమని జిల్లా టూరిజం అధికారి ఎన్.నారాయణరావు అన్నారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యువ టూరిజం క్లబ్‌ను బుధవారం స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని క్లబ్‌ల ప్రాధాన్యతను వివరించారు. జిల్లాలో పర్యాటక ప్రదేశాలపై పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని, అవసరమైన శిక్షణను క్లబ్ సభ్యులకు ఇస్తామన్నారు. పర్యాట ప్రాంతాల గురించి ప్రచారం చేయడమే ప్రత్యేక అజెండా అన్నారు. కేంద్ర మంతిత్వశాఖ సూచనల మేరకు జిల్లాలోని డిగ్రీ కళాశాలల్లో టూరిజం క్లబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కళాశాల డైరెక్టర్ దుర్గాప్రసాద్, ఎల్.ఎల్.నాయుడు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

'అభ్యసనాభివృద్ధికి కృషి చేయాలి'



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఐటీడీఏ పీవో కల్పనాకుమారి

టెక్కలి: గిరిజన ప్రాంతాల్లోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి కృషి చేయాలని ఐటీడీఏ పీవో కల్పనాకుమారి ఆదేశించారు. మండలంలోని పెద్దసాన పంచాయతీ పరిధి కండికోపేట పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసనాభివృద్ధి గురించి తెలుసుకున్నారు. గిరిజన ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు చిత్తశుద్ధితో బోధించాలన్నారు. అనంతరం పాఠశాలలో సమస్యలను తెలుసుకున్నారు.